# అవధానిగారి ఆశయములు.

భారతదేశమందు ప్రశిద్ధికెక్కిన పరిదేశము కోనసీమలో నివసించే భాగ్యం నాకు పట్టింది. నేను నివసించే గ్రామం అంత పల్లెటూరుగాదు పట్నవాసంగాదు. ఒక నాలుగు కచేరీలు, ఒకరడజను కాఫీహోటళ్లు, రెండు మూడు రాజకీ పార్టీలు, ఒక హైస్కూలు వున్నాయి. మా గ్రామంలో చదువుకున్న పండితులుకూడా వున్నారు. అట్టి పండితోత్తములలో మన అవధాని యొకడు. లబ్ధాగ్రేసర చక్రవర్తి. పరమ ఛాందసుడు. నిత్యకర్మానుష్టానపరుడు. మాటలు కోటలు దాటుతూంటాయి. ఆకాశహర్మ్యల నిర్మాత. తనంతటివాడు లేడంటాడు.

అవధాని లోభైనప్పటికీ యింట్లో భార్యారత్నం పోరుపడలేక కుమారుడగు మోహనరావుకి బి. ఎ. దాకా కాకినాడలో చదువుచెప్పించి, యమ్. ఎ. కి కూడా చెన్నపట్నం పంపించాడు. యమ్. ఎ. పూర్తి అయ్యాక ఒకనాడు మోహనరావు మా గ్రామంలో దిగాడు. ఏరోప్లైన్ కొత్తగావచ్చినప్పుడేనా అంతమంది జనం దాన్ని చూడ్డానికి వెళ్ళివుండరు కాని మోహనరావు యమ్. ఎ. గారిని చూడ్డానికని మాగ్రామంలో జనాభాఅంతా వొచ్చారు; ఎందుచేతంటే ఛాందసచక్రవర్తిన్నీ, లబ్ధాగ్రేసరుడున్నూ అయిన అవధానిగారి కొడుకేమిటి యింగ్లీషుచదువు చదవటం యేమిటని.

తనకొడుకు యమ్. ఎ. ప్యాసు అయ్యాడు కదా అని అవధానికి యిదివరకుకంటె యింకొంచెం కళ్లు నెత్తిమీదికొచ్చాయి. తాను యమ్. ఎ. చదువువరకు ఖర్చుపెట్టిన డబ్బుకి రెండింతలు కట్నంక్రింద లాగదామనే వుద్దేశంలోనున్నాడు.

బెజవాడలో యేదో గొప్పసంబంధం వున్నదనిన్నీ, యెంతకట్నమేనా యివ్వటానికి పిల్లతండ్రి సిద్ధంగావున్నాడనిన్నీ ఒకసారివచ్చి పిల్లనిచూచుకో వలసిందనిన్నీ అవధానిగారి బంధువుడొకడుత్తరం వ్రాశాడు. భుజాలెగరేసుకుంటూ బయల్దేరాడుఅవధాని.

ఇహ మోహనరావు సంగతి. అతడెప్పుడు బయటికొచ్చినా ఫుల్ సూట్‌లో వచ్చేవాడు. అవధాని బెజవాడవెళ్లిన నాటి సాయంకాలము మోహనరావు సిల్కుసూటు వేసుకుని షికారు బయల్దేరాడు. తోవలో ఇంటరుగుమీద పెద్ద కాపుగారమ్మాయి నిలబడివుంది. నవయౌవన వయోవిలాసిని. పద్నాలుగు సంవత్సరాలుంటాయి. యస్. యస్. యల్. సి. చదువుతోంది. కాపుగారుకూడా వున్నతాశయాలు కలవాడే. ఆవిడ యే యిన్‌స్పెక్ట్రెస్ ఆఫ్ స్కూల్సు గానో యాక్టు చెయ్యటం చూడాలని ముచ్చట. ఆరోజున ఇందిర (కాపుగారికూతురు) మబ్బురంగు సన్నని నీలి పైటపరికిణీ ధరించి పొడుగాటి లోలకులు ధరించి, మెళ్ళోసన్నగొలుసు వేసుకుని, డజనున్నర సబ్బుబిళ్ళలు ఖర్చుపెట్టాక యింత స్నో పూసుకుని నిలబడింది. మోహనరావామెను చూచాడు. ఇందిర అతనిని చూచింది. ఇద్దరిమీద మన్మధుడు సైమల్‌టేనియస్ గా బాణాలొదిలాడు. లవ్ యట్ ఫస్టు సైట్ వారిద్దరియెడల అనువర్తించింది

మెల్లిగా ఇందిరతోటి పరిచయం చేసుకున్నాడు. నాలుగైదు రోజులు గడిచాయి. మోహనరావింటిదగ్గర నున్నంతసేపూ, ఇందిరనిగూర్చిన ధ్యానమే. చివరికి ఒకరోజున తాను, ఇందిర, కల

కత్తా వెళ్ళిపోయారు. కావుగా రిష్టంమీదనే.

బెజవాడలో అవధానిగారు చక్కగా సంబంధం స్థిరపర్చుకుని మావూరొచ్చారు. ఆయనకి సంగతంతా తెలిసింది. తోకతొక్కిన త్రాచులాలేచాడు. పెళ్లాన్ని చాలాతిట్లు తిట్టాడు. ఇహ తనిక్కడుండనన్నాడు. ఇంకట్లో ఇందిరా మోహనులు భార్యాభర్తలుగా కలకత్తానుండి దిగారు. తక్షణం అవధాని ఆస్తిలో సగం కొడుకిచ్చి మిగిలిన సగం పుచ్చుకుని తానూ, భార్యా తీర్థయాత్రలకి పోయారు. వారుపోయి యిప్పటికారు సంవత్సరాలయింది. ఇలా అడుగంటాయి అవధానిగారి ఆశయాలు.

అయ్యగారి శ్రీరామమూర్తి.

---

# మూడు నాటకాలు.

శ్రావ్యకావ్యం, దృశ్యకావ్యం, రెండు. నాచిన్నప్పుడు సంగతి. ఒకటి చెవులతో వినేది. మరొకటి వినేది కనేది. రెండోదాన్నే నాటకం అనేవారు. పూర్వులు వీటికే నిబంధనలు ఏవో పెట్టరు. ఇప్పుడు శ్రావ్య కావ్యములోంచి గ్రామపోను కావ్యం (గ్రామపోను నాటకం) పుట్టింది. దృశ్యకావ్యంలోంచి టాకీనాటకం. ఇల్లా పిల్లలు పుడతవని పూర్వీకులు కలలోకూడా తలచివుండరు. స్టేజినాటకం ఉందంటే రమారమి నాల్గుగంటలైనా పడుతుంది. టాకీనాటకం అయితే రెండుగంటలు. స్టేజినాటకంలో నటులు పొరపాటునైతేనే, తెలియక్కైతేనే తప్పులుచేసినా రెండో నాటకంలో దిద్దుకుంటారు. దురదపెట్టినా చేత్తో స్టేజిమీద బరుక్కున్నా, రొంపచే చీదుకున్నా ఏదో తోసుకుపోతుంది. ఇల్లాంటి పనులు సినీమాలో చెల్లవు.

స్టేజినటులు కాస్తో కూస్తో అందవికారంగా ఉన్నా, కర్రిముద్దులయినా, మర్రిముద్దులైనా సరే చెల్లిపోతారు. అనవసరంగా మొఖం చిట్లించుకోవచ్చు. ఎవరేనా వన్సుమోర్ అంటే ఉబ్బిపోయి అసందర్భంగా స్టేజిముందుకువచ్చి చేతులు ఎగరవేస్తూ, వయిటేనాచూసుకోనకుండా హాలుకేకలు ఎగిరేటట్లుపాడొచ్చు. వేళాకోలం చేస్తే మొఖం మాడ్చుకోవచ్చు. ప్రేక్షకుల సైట్సుకు ఏక్సేంజి సైట్సు కొట్లాచ్చు. ఇంకా ప్రజలు ఉద్రేకపూరితులైతే నటులు ఆసుపత్రికి వెళ్ళటమో, లేక వాళ్ళఊళ్లో "ఫ్యాన్సీ షామాట్టు" షాపు పెట్టడమో జరుగుతుంది. ఇటువంటికష్టాలు సినీమా ఫిల్ముకు ఉండవు. రంగు ఎల్లాఉన్నా ముక్కు మొఖం వంకరలేనివాళ్లు ఉండాలి. బొంగురుగొంతుకలు. గాడిదగొంతుకలు పనికిరావు. అభినయిస్తూ ఏమాత్రం తప్పుపనిచేసినా కెమేరా ఊరుకోదు. కెమేరా చెప్పినట్లు వినాలి.

స్టేజి అభినయం చాలా తేలిక. శ్రీరాములు మొదలు చిత్తగించువరకు వరుసపెట్టి అభినయించవచ్చు. అడ్డులులేవు. సినీమాఅభినయం అయితే ఒకొకప్పుడు ఆఖరుసీనుముందు, ముందుసీను ఆఖరిని ఇల్లా అభినయించాలి. అయినా వరుసపెట్టవీలుండదు. ఒక్కసీను ఉందంటే దాన్ని ఏపాతికసార్లో ఆవృతారు. స్టేజిమీద తెరఎత్తినలగా